కథ

# నాకు నువ్వు నీకు నేను

వక్కలంక పద్మావతి

**రాగిణి బేగంపేటలో సిటీబస్ దిగేసరికి సరిగ్గా ఏడుగంటలైంది. ఆరోజు బస్ మరీ లేటయ్యిందామెకి. ప్రతీ ఆఫీసులు, స్కూల్స్, కాలేజీలు వదిలే టైం కాబట్టి బస్ దొరకటం కష్టం. పైగా ఎక్కేవాళ్లని దిగేవాళ్లని తోసుకుంటూ బస్ ఎక్కటం ఆమెకు చాతకాదు. కాస్త ఖాళీగా వున్న బస్ చూసుకుని ఎక్కి యింటికొచ్చేసరికి ప్రొద్దుపోతుంది.**

యింట్లో అడుగుపెట్టేసరికి కొడుకులిద్దరూ స్కూల్ నుంచి వచ్చి యిల్లంతా భీభత్సం చేసి పెట్టారు. పెద్దకొడుకు కల్యాణ్‌కి పదేళ్లు. వాడికంటే రెండేళ్లు చిన్నాడు పవన్.

ప్రశాంత్ ఇంట్లోలేడు. పనిపిల్ల కొండమ్మ రాలేదనుకుంటా. పిల్లలిద్దర్నీ యింట్లోపెట్టి బైట తాళం వేసి వెళ్లిపోయాడు.

కొండమ్మ రాలేదని తెలిసి పిల్లల్ని, యింటినీ అలా వదిలేసి అతనలా బైటికెళ్లి పోయినందుకు భర్తమీద చెప్పలేనంత కోపం వచ్చింది రాగిణికి. తాళం తీసి లోపలికి వెళ్లింది.

పిల్లలు ఒకరిమీద ఒకరు పడి కొట్టుకుంటున్నారు. అప్పటికే ఒక ఫైటింగ్ సీన్ అయిపోయినట్టుంది. పెద్దాడికి నుదుటిమీద పెద్ద బొప్పికట్టి, ముఖం కందగడ్డలా అయింది. అప్పటికి చిన్నాడు ఎస్కేపైనట్టున్నాడు. అందుకే నీ అంతు చూస్తా్రనా అంటూ వాడిమీద కెగబడుతున్నాడు కల్యాణ్.

గబగబ వచ్చి యిద్దర్నీ విడదీసి, సర్దిచెప్పి బిస్కట్స్, ఫ్రూట్స్ ఇచ్చి, ఇంటి ప్రక్షాళన మొదలుపెట్టింది.

ఇది రోజూ జరిగే భాగోతమే అయినా ఆ రోజెందుకో చాలా విసుగు, కోపం, చిరాకు అనిపించిందామెకి.

పిల్లలకి స్నానం చేయించి, వంట చేసుకుని, ఆమె స్నానం కూడా అయ్యాక అప్పడొచ్చాడు ప్రశాంత్. అతను రాగానే ఆమె నవ్వుతూ విష్ చేయలేదు. మల్లెపూలు ఎలాగూ తేడు కాబట్టి అందుకోడం అనే సీనుండదు.

పెళ్లయిన కొత్తల్లో అదే అడిగింది ఓసారి రాగిణి. "కార్లోనేగా, అలా వస్తూ కాసిని మల్లెపూలు తేవచ్చు కదా" అని అంటే, "మైగాడ్, ఆ ట్రాఫిక్‌లో కారాపి, పూలు కొనితెచ్చి నీ జడలో తురమటం అంటే నావల్ల కాదు. యిల్లంట వస్తాయి ఆ గోలంతా నువ్వే చూసుకో!" అనేవాడు.

ప్రశాంత్ బ్యాంక్ ఆఫీసర్. పేరు ప్రశాంత్ అయినా కోపం ఎక్కువ. ఎంత త్వరగా ఇరిటేటవుతాడో, ఇతనేనా అలా ప్రవర్తించింది అనిపించేంతగా కూలయిపోతాడు.

అది రాగిణికి నచ్చదు. రాగిణి తల్లిదండ్రులకి ఆమె ఒక్కతే కూతురు. అవురూపం. జీవితంలో అన్నీ మనం అనుకున్నట్టే జరిగిపోతుంటాయి అనుకునేవిధంగా పెరిగింది.

దానివల్ల పెళ్లయ్యాక ప్రశాంత్ స్వభావంతో సర్దుకోలేకపోయింది. అతను మంచి ఎగ్జిక్యూటివ్‌లా వుంటాడే తప్ప, ఫ్రెండ్లీ నేచర్ లేదనిపించింది.

కుటుంబజీవితం మీద అతనికి ఏ రకమైన అనుభూతులు కానీ, ఫీలింగ్స్ కానీ లేవనిపించేలా వుండేదతని ప్రవర్తన.

ఎప్పుడు ఆఫీసు, ఫ్రెండ్స్, బుక్స్, వీటికి తోడు కంప్యూటర్ కోర్సులు, టెస్టులు...ఏదో సాధించాలనే తపన. ఇవన్నీ తన ఎమోషన్స్‌ని డామినేట్ చేస్తున్నాయే తప్ప మీమీద ప్రేమ లేకపోవడం లేదు అంటుంటాడు.

అది అర్థం చేసుకుని ఆదరిస్తే తను కోల్పోయేదంటూ ఏమి వుండదు. కానీ అందుకు ఆమె అహం అడ్డొస్తుంది. జీవితంమీద అల్లుకున్న అందమైన కలలన్నీ ఒక్కొక్కటిగా కోల్పోతున్నట్టు బాధపడుతుంటుంది రాగిణి.

అందుకే స్వంత వ్యక్తిత్వం తనకంటూ అవసరం లేకపోయినా ఉద్యోగంలో చేరింది. అందువల్ల తమ కుటుంబ జీవితానికి మరింత దూరమౌతున్నావని గ్రహించలేకపోతుంది.

పిల్లల్ని హోంవర్క్ నుంచి లేపేసి, హైపిచ్‌లో టేప్ రికార్డర్ ఆన్‌చేసి ఓ పదినిమిషాలు వాళ్ళతో పిచ్చి పిచ్చిగా గంతులేసేసి, స్నావం చేసొచ్చి భోజనానికి కూర్చున్నాడు.

రాగిణి అన్నం వడ్డిస్తూ గిన్నెలు ప్లేట్లు విసిరి విసిరి కొట్టడం చూసి, "ఏమైంది నీకు" అన్నాడు సీరియస్‌గా.

"నీ బాధ్యతా రాహిత్యానికి పిచ్చెక్కిపోతుంది" అంది. అప్పటివరకు అణచుకున్న కోపం, ఉక్రోషం ఒక్కసారి పడగవిప్పాయి.

"అర్థమైంది పిల్లల్ని వదిలేసి వెళ్లాననేగా నీ వన. కొండమ్మ కోసం చూశాను. రాలేదు. నువ్వొచ్చేవరకు వెయిట్ చేసే టైం లేదు. వెళ్లిపోయాను" అన్నాడు.

"అంతేనా! చిన్న పిల్లల్ని అలా వదిలేసి వెళ్లిపోవడమేనా!"

"వెళ్లక.. గుమ్మంలో నీకోసం ఎదురుచూస్తూ కూర్చోమంటావా? అసలు నీకెందుకా ఉద్యోగం. పిల్లలంటే అంత ప్రేమ వుంటే యింటి పట్టు నుండి కేర్ తీసుకోవచ్చుగా!" అన్నాడు.


"తీసుకుంటాను 24 గంటలు నీ గురించి పిల్లల గురించి శ్రద్ధ తీసుకోడానికే నేను పుట్టాను. నా జీవితానికింకేం పరమార్థం లేదు."

"ఇప్పుడు నీకేం తక్కువైందని. మన పిల్లల్ని మనం బాధ్యతగా చూసుకోడంలో తప్పేం వుందీ ఐ కాంట్ అండర్ స్టాండ్ దిస్."

"అంతే! ఈ జన్మకి నీకేం అర్థం కాదు. ఈ బాధ్యతనేది నాకొక్కదానికేనా, నీకెందుకుండకూడదూ! అహంకారం. మగవాడిననే అహంకారం. ఇగో" అంది ఆవేశంతో వూగిపోతూ.

"నువ్వెలా అనుకుంటే అలాగే. ఓకె. పిల్లల్ని, సంసారాన్ని చూసుకోడం బాధ్యతల్ని పంచుకోడం అవుతుందే కానీ, ప్రతి చిన్న విషయాన్ని ఎనలైజ్ చేస్తూ స్టుపిడ్‌లా బిహేవ్ చేస్తున్నావు" అన్నాడు.

"మూర్ఖురాల్ని నేను కాదు. నువ్వు..నువ్వు పరమ మూర్ఖుడివి. ఏ ఎమోషన్స్ లేని రాయివి" అంది.



"షటప్"

"ఐ సీ యూ..."

"రాగిణీ! హద్దు మీరుతున్నావ్!"

"నీలాంటి వాణ్ణి కట్టుకున్న ఏ ఆడదైనా చేసే పనే అది."

"నాతో అంత బాధపడుతూ బ్రతకడం దేనికి? నీ కిష్టమైన దారి నువ్వు చూసుకో. నాకేం అభ్యంతరం లేదు" అన్నాడు.

"నీ అభ్యంతరాలతో నాకేం పని. పిల్లలకోసం భరిస్తున్నాను."

"రొటీన్ డైలాగ్. పిల్లలు కావాలంటే నువ్వే తీసుకో!"

"దీన్నిబట్టి తెలుస్తుంది నీకెంత మనసుందీ! నువ్వు కాదంటే నీ దగ్గరే పడుండాల్సిన ఖర్మ నాకు లేదు. టు హెల్ విత్ యువర్ బ్లడీ తాళీ" అంటూ గబగబ మెళ్లో తాళిబొట్టు తీసి అతనిమీదికి విసిరి, ఛ ఛ...సారం లేని సంసారం చేయటం నావల్ల కాదు. పోతాను. డైవోర్స్‌కి అప్లయ్ చేస్తాను. బోర్‌డ్ విత్ బ్లడీ లైఫ్" అని విసురుగా బెడ్‌రూమ్‌లోకి పరుగుతీసింది దుఃఖం తన్నుకొస్తుండగా.


బిక్కచచ్చిపోయి చూస్తున్న పిల్లల్ని దగ్గరికి తీసుకుని "భయపడ్డారా?" అన్నాడు.

"లేదు. అలవాటైపోయింది" అన్నారిద్దరూ ఒక్కసారి!

"యూ.." అంటూ జుట్టు పీక్కున్నాడు ప్రశాంత్.

* * * * *

అప్పుడు సమయం రాత్రి పన్నెండు గంటలలైంది. వూరంతా ప్రశాంతంగా నిద్రపోతున్నా కావేరి కళ్లు మాత్రం భర్తకోసం ఎదురుచూస్తున్నాయి.



## రామానాయుడు ప్రపంచ రికార్డు

తెలుగు సినిమాలు చూసే వాళ్లలో డి.రామానాయుడు తెలీని వాళ్లుండరు. అయితే ప్రపంచంలో అందరికంటే ఎక్కువ సినిమాలు నిర్మించినందుకు గాను ఈయన పేరు గిన్నిస్ బుక్‌లోకి ఎక్కనుంది. ఇప్పటి వరకు ఈయన 20 మంది కొత్త దర్శకుల్ని, పదిమంది హీరోయిన్లని, ముగ్గురు సంగీత దర్శకుల్ని తెరకు పరిచయం చేశారు. ముగ్గురు ముఖ్యమంత్రులతో సినిమాలు తీసిన ఘనత కూడా ఈయనకి దక్కింది.

కావేరి పెద్దగా చదువుకోలేదు. ఆస్తిపాస్తులూ లేవు. ఆమె అందం, అణకువ చూసి ఆమె అత్తమామలు తన కొడుక్కి చేసుకుని, తన స్నేహితుణ్ణి ఆ విధంగా ఆదుకుని స్నేహధర్మాన్ని పాటించారు.

అందుకు తగినట్టుగానే కావేరి అత్తమామల వూహలు తారుమారు కాని విధంగానే నడుచుకుంది.

ప్రకాష్ ఎం.బి.ఏ. చేసి ఓ ప్రయివేట్ కంపెనీలో జాబ్ చేస్తూ, ఇద్దరు పిల్లల్తో హాయిగా కాలం గడువుతున్నారు.

మారుతున్న కాలంతో పాటు మనిషి కోరికలు, అవసరాలు మారిపోతుంటాయి. అందుకు ఉదాహరణ కావేరి.

కూతురికి గొప్ప సంబంధం, కొడుక్కి మంచి చదువు, నలుగురిలో తమ స్టేటస్ పెంచుకోటానికి ఆ వుద్యోగం సరిపోదనీ, బిజినెస్ చేయమని పోరింది. ఫలితంగా ఉద్యోగానికి రిజైన్ చేసి ఫ్రెండ్స్‌తో బిజినెస్ మొదలుపెట్టాడు ప్రకాష్.

అప్పటినుండి మొదలయ్యాయి వారిద్దరి మధ్య మిస్ అండర్‌స్టాండింగ్స్.

బిజినెస్‌తో పాటు పార్టీలు, ఫ్రెండ్స్‌తో అర్ధరాత్రి వరకూ కాలక్షేపాలు, వీటికితోడు బిజినెస్‌లో అప్ అండ్ డౌన్స్ ఇద్దరి మధ్య అగాధాన్ని సృష్టిస్తూ సంసారాన్ని, పిల్లల బుర్రల్ని పాడుచేయడం మొదలైంది.

మార్గం వుందా లేదా అనేది చూడకుండా, అనుకున్నది చేయాలని మొండిగా అడుగు ముందుకు వేసినందుకు కట్టుకున్న మనిషితో సంబంధ బాంధవ్యాలు తెగతెంపులు చేసుకునే పరిస్థితి వచ్చింది యిద్దరికీ!

ఇవన్నీ ప్రతి సంసారంలోనూ జరిగేవే! పిల్లల భవిష్యత్తు బావుండాలని, అందుకు ఆర్థిక పరిస్థితి మెరుగు పరచుకోవాలనుకోడం తప్పులేదు. ఏ లక్ష్యమూ లేకుండా గొంగళిపురుగులా బ్రతకాలని ఎవరూ అనుకోరు! కానీ ఇక్కడ దారిలోపించింది అవగాహన.

ఒక గమ్యం చేరడానికి ఎంతో కష్టపడాలి. అందుకు ఓర్పు కావాలి. ఓవర్‌నైట్‌లో మార్పులు, రియలైజేషన్స్ వచ్చేయాలంటే రావు. ఒకరికొకరు నెమ్మదిమీద ఇంప్రూవ్ చేసుకోవాలి! అంతే!

కాలింగ్‌బెల్ వినిపించి వెళ్లి తలుపు తీసింది కావేరి.

"ఫోంచేయలేదు. అన్నం వడ్డించు" అన్నాడు.

"ఏం పాపం. ఈ రోజెక్కడా పార్టీ లేదా!" అంటూ వ్యంగ్యం కొట్టింది.

"లేదు. ఏం, నీకేమైనా అభ్యంతరమా!" అన్నాడు.

"నాకేం అభ్యంతరం వుంటుంది. ' వుంటే మాత్రం పట్టించుకునే సంస్కారం మీకెక్కడిది?"

"కావేరీ, యూ ఆర్ ఎక్సీడింగ్ యవర్ లిమిట్స్."

"అర్థమయ్యేట్టు తిట్టండి. సమాధానం ఏం చెప్పాలో అదే చెప్తాను."

"అదే నేను చేసిన పొరపాటు. చదువు సంధ్య లేని నిన్ను...నీ వాళ్లు నా వాళ్లు కలిసి నా మెడకి చుట్టారు. అర్థం చేసుకోవు. వన్ను చేసుకోనివ్వవు. నా బ్రతుక్కి నువ్వే పెద్ద మజిలీ..."అన్నాడు.

"అంత బాధపడుతూ భరించనక్కర్లేదు. విడాకులిచ్చేయండి. నాదారి నే చూసుకుంటాను. మీరు చెప్పిందల్లా వినడానికీ, చేసిందల్లా భరించడానికి కీ ఇస్తే ఆడే బొమ్మని కాదు. లోకంలో ఎందరో ఎన్నో రకాల బిజినెస్‌లు చేస్తున్నారు. సంపాదిస్తున్నారు. మీరు చేసే ఇంతోటి బోడి బిజినెస్‌కి. కొండలు పిండి చేస్తున్నట్టు ఫోజు. నా వల్లకాదు మీతో సంసారం చేయడం. రేపే అత్తయ్య మావయ్యలకి ఓ మాట చెప్పేసి నా దారి నే చూసుకుంటాను." అంటూ వెళ్లి పడుకుంది.

టి.వి. ఆన్‌చేసి, భోజనానికి కూర్చోబోతుంటే...' మనసు గతి యింతే మనిషి బ్రతుకింతే' పాట వినిపించి 'డామ్ యూ.. ' అనుకుంటూ స్విచ్ ఆపేశాడు.

* * * * *

అనుకోకుండా వచ్చిన కొడుకు కోడళ్లని చూసి అలివేలుమంగ, రంగనాథం సంబరపడిపోయారు.

ప్రకాష్ ప్రశాంత్ ఒకర్ని చూసి ఒకరు ఆశ్చర్యపోయారు. అమ్మా నాన్నల్ని చూడాలన్పించి వున్నట్టుండి బయల్దేరామని సమాధానాలు చెప్పుకున్నారు.

తల్లిదండ్రులంటే కొడుకులిద్దరికీ ఎంత గౌరవాభిమానాలున్నాయో, కోడళ్లకీ అంతే! తమ భర్తలతో ఎంత వేగిపోతుందీ చెప్పి, తీసుకున్న నిర్ణయాన్ని కూడా వివరించాలనుకున్నారు ఎవరికి వాళ్లు.

రంగనాథం గారికి డెబ్బై ఏళ్లు పైబడ్డాయి. అందమైన ముఖవర్చస్సుతో ఆది దంపతుల్లా వుంటారిద్దరూ!

కొడుకుల కిష్టమైనవన్నీ అపురూపంగా చేస్తూ వంటలో నిమగ్నమైపోయింది అలివేలుమంగ.

కోడళ్లిద్దరూ ఆమెకు సాయంచేస్తూ 'అత్తమ్మా! మీతో మాట్లాడాలి' అంటూన్న ఆవిడ విన్పించుకోలేదు. తన ధోరణిలో తను తన పిల్లల చిన్నప్పటి చేష్టల్ని విశ్లేషిస్తుంది.

"ఎందుకత్తమ్మా మీకీ శ్రమంతా! మేము వున్న ఈ రెండు రోజులైనా రెస్ట్ తీసుకోండి! మా దగ్గరకి వచ్చేయమంటే రారూ!" అన్నారు.

ఆవిడ నవ్వి ఆప్యాయంగా చూసింది కోడళ్లని." నాకు కూతుళ్లు లేని లోటు తీరాలనే మీతో 'అత్తమ్మా' అనిపించుకుంటున్నాను. అండ ఆదరణలకోసం కోడళ్ల దగ్గర చేరిన అత్తగార్లని 'అత్తయ్య' అన్న పిలుపులోంచి 'మా అత్తముండ' అంటూ సంబోధించే ఎంతోమంది కోడళ్లని చూశాను నేను. తప్పు ఎవరిదన్నా కానీ, ఆ స్థితి తెచ్చుకోవాలని లేదమ్మా నాకు. నేను పోయేవరకు మీ ప్రేమ ఇలావుంటే చాలు.

అయినా నాకు కొండంత అండ మీ మామగారున్నారు. ఎవరూ వేలెత్తి చూపని విధంగా పిల్లల బాధ్యతలు నెరవేర్చారు. మిమ్మల్ని కళ్లారా చూస్తూ, మీ వున్నతిని మనసారా కాంక్షిస్తూ, ఈ చివరి దశలో ఆధ్యాత్మికంవైపు పయనిస్తూ, ఒకరికోసం ఒకరంగా బ్రతుకు గడుపుతున్న మమ్మల్ని మీమాట కాదన్నామే అనుకునేలా చేయొద్దు.

నాకు పెద్ద చదువులేదు ప్రపంచ జ్ఞానము లేదు. వయసులో వున్నప్పుడు ఆయన ఎన్నో తప్పులు చేశారు. అవన్నీ క్షమార్హమైన తప్పులని క్షమించానే కానీ విడిపోయి అనుబంధాన్ని తెంచుకోవాలనుకోలేదు. సర్దుకుపోడానికి వీలైన ప్రతితప్పునీ పెద్దగా వూహించుకుని విడాకులు, విడాకులంటూ ఈ కాలం పిల్లలు సంసారాల్ని శకలాలు చేసుకుంటున్నారు. ఆ శకలాల్లో పిల్లలెలా నలిగిపోతున్నారో చూస్తున్నారా!

తరాల్లో వచ్చిన మార్పు కాబోలు. వారి వారి దృష్టిలో అది కరెక్టు కావచ్చు కానీ అందమైన జీవితాన్ని ఆస్వాదించడానికి దూరమౌతున్నారన్నది నిజం. జీవితం తాలూకు అన్ని రకాల కోణాలు అనుభవించిన అనుభవంతో బ్రతుకు సాఫీగా గడి

చిపోయింది. నా చివరి దశ కూడా ప్రశాంతంగా ఆయన సమక్షంలో గడపాలనీ, ఆయన చేతుల్లో పోవాలనీ..." ఆమె ఓక్షణం ఆగింది.

"నా మాటల్లో మీరు నొచ్చుకునే అంశమేదైనా వుంటే మన్నించండి. సత్యమేదైనా వుంటే సరిదిద్దుకోండి" అందామె కోడళ్లని ప్రేమగా చూస్తూ!

ఏదో అర్థంకాని భావోద్వేగంతో వారి శరీరం కంపించింది. చేజార్చుకోబోతున్న జీవితాన్ని అందించి, తమ నైతిక బాధ్యతని గుర్తుచేసి, బ్రతుకుబాటని సరిచేసే దేవతలా కనిపించిందావిడ.

అప్పటివరకు గుండెలో గూడుకట్టుకున్న అహంకారం, అజ్ఞానం క్షాళనమైన క్షణమది.

కోడళ్ల మనసుని, వారి భావోద్వేగాలనీ చదవగలిగిన ఆమె అనుభవం...వారిలోని పరివర్తనని కూడా చూడగలిగింది.

* * * * *

వున్నట్టుండి అర్ధరాత్రి యింట్లో అలజడికి కొడుకులు కోడళ్లు కంగారుగా లేచారు:

లేచి చూస్తే అలివేలుమంగ వళ్లు కాలిపోతున్న జ్వరంతో బాధపడుతుంటే...రంగనాథం ఐస్ ఫర్మంటేషనిస్తూ కన్పించారు.

"మమ్మల్ని లేపలేదేమిటి నాన్నగారూ!" అంటూ కొడుకులిద్దరూ ఆయన చేతిలోంచి ఐస్‌బాగ్ తీసుకున్నారు.

కోడళ్లిద్దరూ ఆమె కాళ్లు పడుతూ ఆందోళనగా చూశారు.

అలా వున్నట్టుండి వచ్చిన జ్వరం వాలుగు, రోజులైనా తగ్గలేదు. మూసినకన్ను తెరవలేదు అలివేలుమంగ. డాక్టరొచ్చి మందులిచ్చి, ధైర్యం చెప్పి వెంటనే వున్నాడు.

అదికాదు ఆ కొడుకుల్ని కదిల్చింది..తండ్రి ముఖంలో దైన్యం. చాటుగా కళ్లు వత్తుకుంటున్న తండ్రిని చూసి "ఏమిటి నాన్నగారూ! జ్వరానికే ఇలా అయిపోతున్నారు. అమ్మకేం కాదు. రెండురోజుల్లో లేచి తిరుగుతుంది చూడండి" అన్నారు.

"తిరగాలి...లేదంటే నాకు జీవితం లేదు. తల్లిలా ఆదరించే ఆ చేయికావాలి. స్వార్థపూరితమైన ఈ లోకంలో...ఈ రాగద్వేషాల మధ్య బ్రతుకు సంతృప్తిగా గడపడానికి ఓ తోడు కావాలి. ఆతోడు భార్య ఒక్కతే...భార్య ఒక్కతే...' 'ఎందుకో ఆయన గొంతు వణికింది.

"మామయ్యగారూ...అత్తమ్మ కళ్లు తెరిచారు" కోడలు పిలుపు విని వేగంగా లోపలికి నడిచాడాయన.

ఆ క్షణంలో తండ్రి కళ్లల్లో కన్పించిన భావాలు కుటుంబ జీవితం మీద ప్రేమనీ, అనుబంధాన్నీ మళ్లీ బ్రతికించుకోడానికి ఉపయోగపడే ఔషధమే అయ్యింది.

## మహేశ్వరి అదృష్టం

ఇండస్ట్రీకి వచ్చిన మొదట్లో శ్రీదేవి చెల్లెలుగా చెలామణీ అయి అవకాశాలు తెచ్చుకున్నా, ప్రస్తుతం తనకంటూ ఒక ప్రత్యేక గుర్తింపును తెచ్చుకున్న మహేశ్వరి ఇలా అంటోంది. ఈ గుర్తింపుకు సగం కారణం అదృష్టం అయితే, మిగతా సగం కారణం తనచేత ఆ యా క్యారెక్టర్లు చేయించుకున్న హీరోలు, నిర్మాతలూ, దర్శకులూ నట. మరి మిగిలిన వాళ్లో.



# విన్నపాలు

## దహనం

డిక్కీ. డిక్కీలో ఓ వేకుంబావున ఓ ముగ్గురు హంతకులొచ్చి నిదరలేపి శవాన్ని అప్పజెప్పివెళ్ళిపోయారు ప్రేమతో. నిధర కాసినందుకు కాసినన్ని టీనీళ్ళ కర్చులు అడుక్కుంటో మరీ అంతా అయిదు వేలు నేను కన్నీళ్ళతో బేరం. ఎక్కిళ్ళొచ్చాయి. డిక్కీలో బొక్క బోర్లా పడివున్నాడు మిత్రుడు పడవ కాయితాలకి అచ్చు వెయ్యటం సరిగ్గాకుదర్లేదు చేతికంటింది సిరా మాత్రమే చివరికి కర్మకాండలకి మళ్ళీ ఆ పడవ కాయితాలే ఓ వంద వాడామనుకోండి తలంట్లకే కుంకుళ్ళకీ ఎంతయిందనీ కర్చీఫులూ పంచాం అందరికీ 'బీరువాలో ఐదు రూపాయిలు దొరికినయ్యమ్మా' అన్నవుడే డిక్కీలో దొరికి పోయాడు మిత్రుడు లాడ్జింగుల్లో పాసింజర్లకి చార్మినార్ పెట్టె మీద నంబర్లేసినవుడే పేకాట క్లబ్బుల్లో చిప్స్ ఒక్కటీ రెండుమూడుగా పంచినవుడే స్వయానా ఓ చెల్లి మంగళ సూత్రాన్ని తాత్కాలికంగా తాకట్టు పెట్టినప్పడే ఆ నేరాల హస్తాల చిట్టచివరి వేళ్ళ కొనలు సాహసపుఊపిరిలో ఉరేసుకున్నాయని తేదీల్లేని ఊరు పేరుల్లేని ఉత్తరాలు అపుడపుడూ డబ్బాలో వేస్తోనే ఉన్నాగానీ ఈ విశ్వపు ధవళ రవళి కళ్ళని సూదుల్లా పొడిచినందుకు డిక్కీలో.

—మో